# ‘సీతారామ’ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం



అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న చీమలపాటి సహకార సంఘం అధ్యక్షుడు భిక్షం

జూలూరుపాడు, జూలై 11: జూలూరుపాడు మండలం నుంచి వెళుతున్న సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌ను రీ డిజైన్ పేరుతో సాగర్ కెనాల్, వైరా చెరువులను నింపి తమ ప్రాంతాన్ని (జూలూరుపాడు మండలాన్ని) విస్మరిస్తే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాడతామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం అఖిలపక్ష సమాశంలో నాయకులు మాట్లాడారు. పాత డిజైన్ ప్రకారమే సీతారామ ప్రాజెక్ట్ నిర్మించాలని, మండల ప్రజలకు తాగు-సాగు నీటిని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రైతుల భూములను బీడువార్చేలా, కాలువ నిర్మాణానికి భూములను ఇచ్చిన రైతులను విస్మరించేలా మంత్రులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారు స్వార్థంతో తమ ప్రాంతాలకు నీటిని తరలించుకుపోతే సహించేది లేదని హెచ్చరించారు. వైరా, సాగర్ కెనాల్‌కు నీటిని తరలించేందుకు రూ.100కోట్లతో వినోభానగర్ వద్ద ప్రారంభించిన లింక్ కెనాల్ నిర్మాణ పనులను వెంటనే రద్దు చేయాలని కోరారున. గత ప్రభుత్వం ఇచ్చిన డిజైన్ ప్రకారంగా ఈ ప్రాంత రైతులకు నీటిని అందించాలని కోరారు. సమావేశంలో సహకార సంఘం అధ్యక్షుడు చీమలపాటి భిక్షం, సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు గుండుపిన్ని వెంకటేశ్వర్లు, యాసా నరేష్, నాయకులు జాటోత్ కృష్ణ, ఆరెం రామయ్య, ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మా, ఏదులాపురం గోపాలరావు, మూడు చిట్టిబాబు, వల్లోజు రమేష్, తంబర్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరికి వరద నీరు



భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి వరద

భద్రాచలం, జూలై 11 : ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. బుధవారం ఉదయం 10 గంటలకు 10.30 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రానికి 11.50 అడుగులకు చేరింది. గురువారం ఉదయం 13.50 అడుగులు ఉన్న గోదావరి సాయంత్రం 7 గంటలకు 14 అడుగుల మేర ప్రవహిస్తోంది. ఎగువన ఉన్న వాజేడు, పేరూరు వద్ద కూడా గోదావరికి నీటి మట్టం పెరుగుతోంది. కొత్త నీటితో గోదావరికి జలకళ ఉట్టి పడుతోంది.

## ఎస్సై శ్రీనివాసరావు మృతికి బార్ సంతాపం



మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

దమ్మపేట, జూలై 11: అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాసరావు మృతిపట్ల దమ్మపేట బార్ అసోసియేషన్ సంతాపం తెలిపింది. కోర్టులోని బార్ రూమ్‌లో గురువారం జరిగిన సమావేశంలో న్యాయవాదులు సంతాప సూచికగా మౌనం పాటించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు మారం సతీష్ కుమార్, ఉడతనేని శ్రీనివాసరావు, బాధ్యులు నరేంద్రబాబు, గొంది మురళి, సంధ్య, మోహన్, అరుణ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

చంద్రుగొండ, జూలై 11: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఆయన గురువారం అవగాహన సదస్సులో మాట్లాడుతూ... బాలికలు తమ హక్కులను తెలుసుకోవాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. ప్రత్యేకాధికారి ప్రమీల, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రవి పాల్గొన్నారు.

## భారీ క్రేన్ ప్రారంభం

మణుగూరు టౌన్, జూలై 11: సింగరేణి మణుగూరు ఓసీ-2లో రూ.1.44 కోట్ల విలువైన భారీ క్రేన్‌ను ఏరియా జీఎం దుర్గం రాంచందర్ గురువారం డంపర్ సెక్షన్‌లో ప్రారంభించారు. అధికారులు వెంకటరమణ, శ్రీనివాసాచారి, వెంకట్‌రావు, మదన్‌నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

జూలూరుపాడు, జూలై 11: చంద్రుగొండ క్రాస్ రోడ్డు అడ్డా ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కమిటీని గురువారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా మల్కం వీరభద్రం, ఉపాధ్యక్షుడిగా పత్తిపాటి మోహన్‌రావు, కోశాధికారిగా రేపాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నేలాల నవీన్, ముఖ్య సలహాదారులుగా బాపట్ల పూర్ణచందర్‌రావు, వల్లమల సాంబయ్య, మరికొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు.

# న్యాయవాదిపై దాడికి బార్ అసోసియేషన్ నిరసన







భద్రాచలం: ఆందోళన చేస్తున్న న్యాయవాదులు, కొత్తగూడెం టౌన్: నిరసన తెలుపుతున్న న్యాయవాదులు, మణుగూరు టౌన్: నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

భద్రాచలం, జూలై 11: సిద్దిపేటలో న్యాయవాదిపై ఏఎస్సైపై దాడిని నిరసిస్తూ గురువారం భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు టి.చైతన్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక న్యాయవాదులకు రక్షణ ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న భద్రాచలం పట్టణానికి చెందిన లాయర్ కృష్ణ ప్రసాద్‌ను అరెస్ట్ చేసి, తీవ్రవాది మాదిరిగా చేతులకు సంకెళ్లు వేశారని, తీవ్రంగా గాయపరిచారని, తిట్టుకుంటూ కోర్టుకు తీసుకొచ్చారని, దీనిని మరువక ముందే సిద్దిపేటలో న్యాయవాదిపై ఏఎస్సై దాడి చేశారని విమర్శించారు.

**కొత్తగూడెం టౌన్..**

కొత్తగూడెం టౌన్, జూలై 11: సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై అక్కడి టూ టౌన్ పోలీసుల దాడిని ఖండిస్తూ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులతో నిరసన తెలిపారు. న్యాయవాదులు గాజుల రామ్మూర్తి, మనుబోతుల సత్యనారాయణ, షేక్ మహమ్మద్ ఖాసీం, చిరంజీవిరావు, సింగు ఉపేందర్, అరికల రవికుమార్, మారపాక రమేష్, కాసాని రమేష్, లక్ష్మి, సరిత, ఉమ, బర్ల రాజశేఖర్, నాగేశ్వరరావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**మణుగూరులో**

మణుగూరు టౌన్, జూలై 11: మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. మేదరమెట్ల శ్రీనివాసరావు, ఎస్‌వీ రమణారెడ్డి, నగేశ్, పోశం భాస్కర్, జాడి చొక్కయ్య, వాసవీ, రుద్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్యకు నిత్య కల్యాణం



రామయ్యకు నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూలై 11: భద్రాద్రి దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్య కల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, నిత్య పూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న 14కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

## సాంకేతికతపై ఆసక్తి పెంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట టౌన్, జూలై 11: సాంకేతికత అంశాలపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచాలని, వారిలోని ప్రతిభను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులను సంసిద్ధం చేసే లక్ష్యంతో స్థానిక వీకేడీవీఎస్ రాజు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ‘ఫ్యూచరిస్టిక్ ఆన్ వీల్స్’ సంస్థ నిర్వహించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుతున్న కాలానుగుణంగా చదువుల్లోనూ మార్పులు అవసరమని అన్నారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాపరావు, సీఐ కరుణాకర్, హెచ్‌ఎం హరిత, కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, సంస్థ సీఈవో మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాలి



తనిఖీ చేస్తున్న డీపీవో చంద్రమౌళి

ఇల్లెందు రూరల్, జూలై 11: పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీల సిబ్బందిదేనని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) చంద్రమౌళి అన్నారు. మండలంలోని ముత్తారపు కట్ట పంచాయతీ కోటపాడు అప్డేషన్‌ను గురువారం సందర్శించారు. పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. సిబ్బందితో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఎంపీవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖతో ఆర్థిక భరోసా



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

దుమ్ముగూడెం, జూలై 11: పోస్టల్ శాఖ సేవలతో ఆర్థిక భరోసా పొందాలని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ శాఖ ఏఎస్‌పీ ఐ.అశోక్‌కుమార్ కోరారు. దుమ్ముగూడెం మండలంలోని సీతారాంపురం గ్రామంలో గురువారం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ముఖ్య అతిథి అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అనేక రకాల సేవలను పోస్టల్ శాఖ అందిస్తున్నదని వివరించారు. తమ శాఖ అందిస్తున్న పొదుపు, బీమా సేవలతో ఆర్థిక భరోసా పొందాలని అన్నారు. కార్యక్రమంలో ఐపీపీబీ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉన్నతాధికారికి కృతజ్ఞతలు



కృతజ్ఞతలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఇల్లెందు రూరల్, జూలై 11: గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల షెడ్యూల్ విడుదలైంది. ఈ సందర్భంగా ఈ శాఖ కార్యదర్శి ఎ.శరత్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. వారు గురువారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో శరత్‌తోపాటు కమిషనర్ సర్వేశ్వర్‌రెడ్డిని కలిశారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ పండిట్స్, పీఈటీ యూనియన్ నాయకులు ఎంసీ నాయక్, మాలోత్ ప్రతాప్‌సింగ్, మూకర రాంబాబు, బానోత్ హరినాథ్ పాల్గొన్నారు.

## జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన ఉండాలి

పాల్వంచ, జూలై 11: జంతు సంరక్షణ చట్టాలపై అధికారులు అవగాహనతో ఉండాలని పీఎఫ్‌ఏ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ యామిని లక్ష్మి అన్నారు. ఆమె గురువారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.







**PUBLIC NOTICE**

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that Smt. **NAFEESA SULTHANA** W/o. Mohammad Abdul Vasey Faruqui, **OCC :** House wife, **R/o.** H.No. 1-33, Sujatha Nagar Village and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**SHEDULE OF THE PROPERTY**

House site of an extent of 455.88 Sq.yards equal to 381.17 Sq Meters, relating to and towards west of the H.No. 1-33 (Assessment No.33) and it is situated at Sujathanagar Village and Mandal, hadradri Kothagudem District,bounded by : **EAST :** Property of Mohammed Amrullah Faruqui 93'-11", **WEST :** Property of Naheed Zaha 99'-6", **NORTH :** Gramapanchayath Road, 42'-11", **SOUTH:** Property of Veerla Ramababu 42'-9"

**PALIVELA GANESH BABU**
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :09.07.2024

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **BHUKYA VIJAYA KUMAR,** S/o. late Bhukya Samulu, **Aged :**20Years, **OCC :** Private Employee, **2R/o.** H.No. 10-111, Mangapeta Village and Panchayath, Sujatha Nagar Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**SHEDULE OF THE PROPERTY**

RCC Building bearing H.No.10-111 with a plinth area of 200 sq. feet along with its house site of an extent of 171 Sq.yards equal to 142.97 Sq.meters, situated at mangapeta Village and Panchayath, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District,bounded by : **EAST :** House of Guguloth Ramu, **WEST :** Gramapanchayath Road,**NORTH:**House of Guguloth Ramdas, **SOUTH:** House of Bhukya Lachu.

**PALIVELA GANESH BABU**
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :09.07.2024


## నేడు న్యాయవాదులకు హెల్త్ కార్డులు

చుంచుపల్లి, జూలై 11: న్యాయవాదులకు హెల్త్ కార్డులను శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అందజేస్తారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు. బార్ అసోసియేషన్ హాల్‌లో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 తర్వాత నమోదైన న్యా యవాదులకు కూడా హెల్త్ కార్డులు జారీ చే యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హెల్త్ కార్డు పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని కోరారు. తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాదిక్ పా షా, రవికుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రతిభ పాల్గొన్నారు.

## ఎంఈవోగా కీసరి లక్ష్మి

అశ్వారావుపేట టౌన్, జూలై 11: అశ్వారావుపేట ఎంఈవోగా అదనపు బాధ్యతలను దమ్మపేట ఎంఈవో కీసరి లక్ష్మి గురువారం చేపట్టారు. ఇక్కడి ఎంఈవో పి.కృష్ణయ్య ఇల్లందు బాధ్యతలు చేపట్టారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

అన్నపురెడ్డిపల్లి, జూలై 11: స్థానిక రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో నిర్మలాజ్యోతి గురువారం పరిశీలించారు. సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**CHANGE OF NAME**

I, **GARINI UMA** (Old Name) W/o, **ANIL KUMAR,** R/o. H.NO. 2-46, MOTAPURAM VILLAGE, NELAKONDAPALLI MANDAL, KHAMMAM DIST. Hereby Change My Name as **GARINE UMA** (New Name) W/o. **ANIL KUMAR** for all purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు

లక్ష్మీదేవిపల్లి, జూలై 11: మండలంలోని దాసరివాడ అంగన్‌వాడీ కేంద్రానికి కొత్తగూడేనికి చెందిన బొల్లు నవీన్ గురువారం 15 కుర్చీలను విరాళంగా అందించారు. ఆయనకు టీచర్ ఆదిలక్ష్మి, కృతజ్ఞతలు తెలిపారు.

## స్కీమ్ వర్కర్లను గుర్తించాలి

కరకగూడెం, జూన్ 11: స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు గురువారం తహసీల్దార్ నాగప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కొమరం కాంతారావు, భవాని, మంగతాయారు, సుజాత, సావిత్రి, లక్ష్మి, భద్రకళ, రమాదేవి, సారక్క, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీర్స్ డే

ఇల్లెందు రూరల్, జూలై 11: రాష్ట్ర ఇం.ఇనీర్స్ డే కార్యక్రమాన్ని ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ బి.సరిత నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీర్స్ పాత్రను, ప్రాధ్యాన్నాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ వివరించారు. అధ్యాపకులు బిందుశ్రీ, కిరణ్‌కుమార్, శేఖర్, ఇంద్రాణి, డాక్టర్ రమేష్, సురేందర్, ఈశ్వర్, శ్రీకాంత్, కుమార్, లక్ష్మణ్‌రావు, సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరసన

పాల్వంచ, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీలో జీ న్యూస్ రిపోర్టర్, కెమెరామెన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ పాల్వంచ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గురువారం ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అధికారికి వినతిపత్రం ఇచ్చారు.

## ‘రక్షణ పేరుతో బలి చేయొద్దు’

కొత్తగూడెం సింగరేణి, జూలై 11: రక్షణ పేరుతో సింగరేణి ఉద్యోగులను బలి చేయొద్దని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని కోరారు. రక్షణ చర్యల అమలులో లోపాన్ని ఎత్తి చూపుతున్న ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల రూపంలో కక్ష సాధిస్తున్నదని ఆరోపించారు. ఇందులో భాగంగానే ఎల్లో కార్డు, రెడ్ కార్డు విధానం ప్రవేశ పెట్టిందని విమర్శించారు. దీనిని వెనక్కు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# కాంగ్రెసోళ్ల కొట్లాట.. ఇద్దరికి తీవ్ర గాయాలు

### పోలీస్ స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు

అశ్వారావుపేట రూరల్, జూలై 11: కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల వారు గురువారం పరస్పర దాడులకు దిగారు. మండలంలోని అనంతారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సూరిబాబు వర్గానికి చెందిన ప్రభాకర్ మనుషులు బుధవారం రాత్రి ట్రాక్టర్‌లో రామన్నగూడెం వైపునకు ఇసుకను తరలిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన నాగేంద్రరావు వర్గానికి చెందిన యువకులు.. ప్రభాకర్ మనుషలను తదితరులను అడ్డుకున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారంటూ అభ్యంతరం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభాకర్ అక్కడకు చేరుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాటా మాట పెరిగి, కర్రలతో దాడులు చేసుకునేంత వరకు వచ్చింది. ప్రభాకర్‌కు, రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత, ఈ గ్రామం నుంచి అనంతారం చేరుకున్న ఇరు వర్గాల వారు అక్కడి రామాలయం సెంటర్‌లో మరోమారు కొట్టుకున్నారు. ఈసారి నాగేంద్రరావు వర్గీయులకు గాయాలయ్యాయి. ఈ రెండు గ్రూపుల వారు పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. పండువారిగూడెం, అనంతారం గ్రామాల్లో ఎస్సై శివరామకృష్ణ విచారణ చేపట్టారు.

# జనాభా నియంత్రణ దినోత్సవ ర్యాలీ





కొత్తగూడెం టౌన్: మాట్లాడుతున్న డాక్టర్ భాస్కర్‌నాయక్, టేకులపల్లి: ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది

కొత్తగూడెం టౌన్, జూలై 11: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ జరిగింది. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. అధిక జనాభాతో అనేక అనర్థాలు వస్తాయన్నారు. అందరూ కుటుంబ నియంత్రణ పాటించడం మంచిదని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన, డాక్టర్ మధువరన్, రాకేష్, డిప్యూటీ డెమో ఎండీ మొయినుద్దీన్, డీపీహెచ్ఎన్ అన్నామేరీ, సిబ్బంది ఇనాక్, విజయ్‌కుమార్, బేబీ తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, జూలై 11: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యార్థులతో కలిసి సులానగర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గురువారం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభాతో కలిగే నష్టాలను విద్యార్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోక్కాళ్ళ వెంకటేశ్వరరావు వివరించారు. డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, సంతు, హౌస్ సర్జన్ డాక్టర్ భూపతిరెడ్డి, మెడికల్ సోషల్ వర్కర్లు దేవకీదేవి, భద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్స్ లక్ష్మీబాయి, కృష్ణవేణి, మెడికోస్ అకహ్యారెడ్డి, హిమాని, ఫౌజుదర్, రవిత్రేయాని, వైద్య సిబ్బంది పార్వతి, విజయ, పరంగిణి, చంద్రకళ, లక్ష్మి, పద్మ, సక్కు, నాగమణి, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ పర్యటన



సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్ శేషాంజన్‌స్వామి

కొత్తగూడెం అర్బన్, జూలై 11: స్థానిక మూడవ వార్డులో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి గురువారం కౌన్సిలర్ కొడగాని పరమేష్‌తో కలిసి పర్యటించారు. సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. డీఈ రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616


## రేషన్ బియ్యం పట్టివేత



టేకులపల్లి: పట్టుబడిన రేషన్ బియ్యం, నిందితులతో డీటీ మహేశ్

టేకులపల్లి, జూలై 11: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై డీటీ మహేష్ పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాలు.. గురువారం తెల్లవారుజాము 5.00 గంటల సమయంలో మద్రాస్ తండా రేషన్ షాపు నంబర్- 3019004 నుంచి 35 క్వింటాళ్ల బియ్యాన్ని డీలర్ మాలోత్ రాజేందర్ ట్రాలీ (టీజీ03 టీఆర్ 2385)లో అక్రమంగా తరలిస్తున్నాడు. దీనిని కొండంగులబోడు గ్రామస్తులు అడ్డుకుని, అధికారులకు సమాచారమిచ్చారు. డీటీ మహేష్ వెళ్లి బియ్యం సహా ట్రాలీని స్వాధీనపర్చుకున్నారు. మద్రాస్ తండా రేషన్ షాపును సీజ్ చేశారు. డీలర్ మాలోత్ రాజేందర్, ట్రాలీ డ్రైవర్ పెద్దబోయిన సాయిలు, రేషన్ బియ్యం కొనుగోలు చేసిన చక్రాల నరసింహారావులపై 6ఏ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేశారు.

**లచ్చగూడెంలో..**



ఇల్లెందు రూరల్: నిందితుడు బత్తుల నవీన్‌తో పోలీసులు

ఇల్లెందు రూరల్, జూలై 11: ఇల్లెందు రూరల్, జూలై 11: మండలంలోని లచ్చగూడెంలో ఈ నెల 10న రాత్రి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న బత్తుల నవీన్‌పై సీఐ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేశారు. 50 బస్తాల బియ్యాన్ని, దీనిని తరలిస్తున్న బియ్యం వాహనాన్ని (ఏపీ 28 టీసీ 5301) సీజ్ చేశారు.

## బాలుడిని ఆదుకున్న ఎస్సై



రక్తదానం చేస్తున్న ఎస్సై మధుప్రసాద్

భద్రాచలం, జూలై 11: తలసేమియాతో బాధపడుతున్న బాలుడిని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ద ఆదుకున్నారు. పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిని పదేళ్ల బాలుడు క్రాంతి కిరణ్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. స్థానిక నీరజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇతడికి ప్రతి 15రోజులకు ఒకసారి రక్తం ఎక్కిస్తున్నారు. ఈసారి రక్తం (ఏ-పాజిటివ్) దొరకకపోవడంతో అతడి తల్లిదండ్రులు మూడు రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆఖరి ప్రయత్నంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించారు. ట్రస్ట్ వారు సాయం కోసం పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ను అభ్యర్థించారు. ఆయన వెంటనే రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ బాధ్యులతో మాట్లాడి, ఏ-పాజిటివ్ రక్తాన్ని ఇప్పించారు. ఎస్సై మధుప్రసాద్ తన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుకు దానం చేశారు. ఆయనకు, ట్రస్ట్ బాధ్యులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ బోల్తా

అశ్వారావుపేట రూరల్, జూలై 11: అశ్వారావుపేట నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న లారీ, మండలంలోని ఉట్లపల్లి సమీపంలో గురువారం కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. డ్రైవర్‌కు, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

## గనులను వేలం వేయొద్దు

టేకులపల్లి, జూలై 11: బొగ్గు గనులను వేలం వేయొద్దని సీపీఐ నాయకుడు గుగులోత్ రాంచందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం టేకులపల్లిలోలో పార్టీ సమావేశంలో మాట్లాడారు. సింగరేణిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## విజిలెన్స్ అధికారుల తనిఖీ

కొత్తగూడెం సింగరేణి, జూలై 11: కొత్తగూడెంలోని రేషన్ షాపు-2ను విజిలెన్స్ సీఐ హన్నన్ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం రాత్రి తనిఖీ చేశారు. సరుకులు అధికంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు.